ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐఏఎస్ – శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కమీషనర్, పరిశ్రమలు, విజయవాడ - అదనపు విధుల భత్యం మంజూరు– ఉత్తర్వులు – జారీ.

==========

సాధారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జి. ఓ .ఆర్ టి. సంఖ్య.446 తేది:28.02.2019.

క్రింది వానిని పరిశీలించండి:-

1) జి.ఓ.ఆర్.టి.సంఖ్య. 517, సాధారణ పరిపాలన (అతి గోపనీయ.ఏ) శాఖ, తేది.08.03.2018.
2) శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కమీషనర్, పరిశ్రమలు, విజయవాడ, లేఖ సంఖ్య.COI/Peshi/2018/4-1, తేది 21.06.2018.
3) జి.ఓ.ఆర్.టి.సంఖ్య 1689, సాధారణ పరిపాలన (అతి గోపనీయ.ఏ) శాఖ, తేది.01.08.2018
4) జి.ఓ.ఆర్.టి.సంఖ్య 2273, సాధారణ పరిపాలన (అతి గోపనీయ.ఏ) శాఖ, తేది.24.10.2018.
5) శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కమీషనర్, పరిశ్రమలు, విజయవాడ, లేఖ సంఖ్య.COI/Peshi/2018/4-1, తేది.19.02.2019.

****

ఉత్తర్వులు :-

పై సూచిక 1 నందు, శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కమీషనర్, పరిశ్రమలు, విజయవాడను, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ గా పూర్తి అదనపు భాద్యతలపై నియమించడమైనది. పై సూచిక 4 నందు సదరు అధికారికి 12 రోజుల ఆర్జిత సెలవును తేది:29.10.2018 నుండి 09.11.2018 వరకు మంజూరు చేయుచు, ముందరి కాలమునాటి సాధారణ సెలవులను తేది.27.10.2018 & 28.10.2018, తరువాతి కాలమునాటి సాధారణ సెలవులను తేది.10.11.2018 & 11.11.2018 వాడుకొనుటకు గాను అనుమతించడమైనది. కావున శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ గా అదనపు విధులను తేది.20.02.2018 నుండి తేది.26.10.2018 వరకు నిర్వహించడం జరిగినది.

2. పై సూచిక 2 లోని శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001) యొక్క అభ్యర్థన మేరకు, పై సూచిక 3 నందు సదరు అధికారి కి, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ గా అదనపు విధులను నిర్వహించినందులకు గాను మొదటి 90 రోజుల కాలమునకు, అదనపు విధుల భత్యంను అతని యొక్క వేతన చెల్లింపులో 1/5 వ వంతున తేది:20.02.2018 నుండి తేది:19.05.2018 వరకు మంజూరు చేయడమైనది. పై సూచిక 5 నందు, సదరు అధికారి, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ గా అదనపు విధులను నిర్వహించినందులకు గాను అదనపు విధుల భత్యంను తేది.20.05.2018 నుండి తేది.17.08.2018 వరకు @1/5 వంతున మరియు తేది.18.08.2018 నుండి తేది.28.10.2018 వరకు @1/10 వంతున మంజూరు చేయవలసినది కోరినారు.

3. పై సూచిక 5 లోని విన్నపమును పరిశిలించిన పిదప, పై సూచిక 3 నందు జారీ చేసిన ఉత్తర్వులకు కొనసాగింపుగా, ఎఫ్ ఆర్ 49 రూల్ మరియు రూల్ 13 (బి), అఖిల భారత సర్వీసులు (వేతనం)

(త్రిప్పి చూడుడు)

నియమాలు, 2016 ప్రకారం శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కు తన ప్రస్తుత విధులు అయిన కమీషనర్, పరిశ్రమలు, విజయవాడ తో పాటు గా మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ యొక్క విధులను నిర్వహించినందులకు గాను అదనపు విధుల భత్యంను తేది:20.05.2018 నుండి తేది:17.08.2018 వరకు గల 90 రోజుల కాలానికి గాను అతని వేతన చెల్లింపులో 1/10 వ వంతున మంజూరు చేయడమైనది.

4. శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), జీతం మరియు అదనపు వేతనముల మొత్తం నెలకు రూ.2,25,000/- లకు మించరాదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ప్రతి
శ్రీ సిద్ధార్థ్ జైన్, ఐ.ఏ.ఎస్ (2001), కమీషనర్, పరిశ్రమలు, విజయవాడ.
చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.
<u>ఇందలి ప్రతి:</u>
ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు & వాణిజ్య శాఖ, వెలగపూడి.
ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
విడి ప్రతి / స్టాక్ ఫైల్

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయం)